# అత్తగారు-కొత్తకోడలు

విజయా సత్యమూర్తి

"అత్తగారూ కొత్తకోడలు" అంటే ఏదో సినిమా కథ అనుకోనేరు. కాదు; ఇది మా ఇంట్లో జరిగిన కథ. మా అత్తగారికి ఓ అమ్మాయి, ముగ్గురు అబ్బాయిలు. ముగ్గురు అబ్బాయిలలో మా శ్రీవారు అందరికన్నా పెద్ద. నేను పెద్ద కోడలిని. పెద్దమరిది శేఖరం. అతని భార్య విమల. రెండో మరిది ఆంజనేయ వరప్రసాద్. పెళ్ళి కావలసిన ఆడపడుచు శ్యామ పి. యు. సి. చదువుతున్నది.

నాకు ముచ్చటగా ముగ్గురు పిల్లలు, సూర్యం, చంద్రం, రేవతి. నా పేరు కమల. ఇది మా సంసారం.

చిన్న మరిది ఆంజనేయ వరప్రసాద్, బొంబాయిలో ఉద్యోగం చేస్తున్నాడు.

ఓరోజు అతడిదగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. ఉత్తరంలో సారాంశం ఏమంటే, "నేను కొన్ని కారణాలవల్ల మా ఆఫీసులో పనిచేసే మాలినిని రిజిష్టర్ మ్యారేజ్ చేసుకోవాలిసి వచ్చింది. వెంటనే చేసుకున్నాను. నేనూ, మాలినీ శనివారం వస్తున్నాము. నేను వచ్చాక వివరాలు చెబుతాను. మాలిని సుగుణాల మాల. మీరే చూస్తారుగా. మేము వచ్చి ఓ నెల వుంటాము".

మా అత్తగారు ఉత్తరంలో విషయాలు విన్న దగ్గరనుంచీ...శివతాండవం మొదలు పెట్టారు.

"ఆంజనేయులు బుద్ధిమంతు డనుకున్నాను. ఇంత కోతి అనుకోలేదేవ్, చిన్నవాడని ఎంతో మంచి సంబంధం చూచి చేద్దామనుకున్నానేవ్" అంటూ రాగాలు మొదలుపెట్టారు.

అదివిన్న విమల "చిన్నవాడని మంచిసంబంధం చేద్దామనుకున్నారా? నాదీ. అక్కడీ మంచి సంబంధాలు కావా! మేమేమీ మిమ్మల్ని రాచి రంపాన పెట్టడం లేదే? ఆ వచ్చే కోడలు ఎలాంటిదో చూడకపోము, మీ బుద్ధులు ఇలాంటివి కాబట్టే మరిదిగారు అలా చేశాడు" అంటూ మూతిమూడు వంకరులు తిప్పింది.

శ్రీవారు 'బుద్ధిమంతుడి'లా అక్కడ నుంచి మౌనంగా లేచి వెళ్ళారు. శేఖర్ ఇటు "విమల"ని సర్దలేక అటు "అమ్మ"కు నచ్చచెప్పలేక తలపట్టుకున్నారు. పిల్లలంతా చోద్యం చూస్తూ నుంచున్నారు.

ఇహ తప్పదని కలుగచేసుకున్నాను. "అదికాదు విమలా! పెద్దతనం ఏదో అన్నారే అనుకో మనమే అన్నట్లు ఎందుకు అనుకోవాలి? బాధతో ఏదో అన్నారులే. "పదపద" అంటూ విమలను అవతలకి పంపాను.

"ఏమే, కమలా, నీవు వింటూనే వున్నావు కదా? ఇప్పుడు దాన్ని ఏమన్నానని విరుచుకుపడింది?" అన్నారు అత్తగారు.

"అది కాదండీ! విమల ఆవేశంతో అనటం తప్ప మనసులో ఏమీ వుంచుకోదు. అన్నీ తెలిసిన మీరుగూడా తొందరపడితే ఎలా?" అంటూ సర్దేశాను.

"నిజమేనే కమలా! ఆ వుత్తరంలో సంగతులు విన్నాక నా మతి మతిలో లేదనుకో, ఇంటికి పెద్ద కోడలివి. నీవే ఏం చెయ్యాలో చెయ్యి తల్లీ!" అన్నారు.

* * *

ఆ వచ్చే తోడికోడలు ఎలా వుంటుందో? అని నేనూ విమలా తెగ ఆతృత పడ్డాము. "బాబాయి" వస్తాడంటూ పిల్లల సందడి. అత్తగారు తెగ ఆందోళన పడిపోతున్నారు. అయినా ఆంజనేయుడికి అవి ఇష్టం, ఇది ఇష్టం, అంటూ, కొబ్బరి ఉండలు, అరిసెలు, అప్పడాలు, చెక్క పకోడీలు, తయారుచేసి రెడీగా ఉంచారు.

ఆ రోజు రానేవచ్చింది. మేముండే పల్లెటూరులో రెండు ప్యాసింజరు రైళ్ళుమాత్రమే ఆగుతాయి.

ఉదయం ఎనిమిదింటికి రావలసిన రైలు మధ్యాహ్నంరెండుగంటలకు వచ్చింది. ఈలోపల శ్రీవారూ, శేఖరు, పిల్లలూ స్టేషన్‌కీ యింటికీ డజనుసార్లు తిరిగారు.

పదిగంటలు దాటిందగ్గరనుంచీ అత్తగారు — రైలువాళ్ళకు బుద్ధిలేదనీ, ఇంగ్లీషువాళ్ళ ప్రభుత్వంలో అసలు టైముకన్నా గంటముందే రైలు బండి, స్టేషను కొచ్చేదనీ, దిక్కుమాలిన స్వతంత్రం వచ్చాక దేశం ఇలా తయారయిందనీ గొణుక్కున్నారు. వాళ్ళు వచ్చేశారని పిల్లల సందడివల్ల గ్రహించాము. అత్తగారూ, నేనూ, విమలా, శ్యామల, ఆదరాబాదరాగా ఎదురు వెళ్ళి నివ్వెరపోయి నుంచున్నాము.

అత్తగారు బుగ్గమీద వేలు వేసుకొని, తెరచిన నోరు మూసుకోటం మరిచిపోయి వుండిపోయ్యారు. అసలు సంగతి. మా మరిదిది మనుపటి అవతారం కాదు. ఇదివరకు సమ్మర్‌క్రాపు, టూత్‌బ్రష్ మీసాలు, మరో శాస్త్రీ పట్టేటట్లు వదులైన లాగూ చొక్కా. ఇప్పుడు పేరుకు తగ్గట్టు పూర్తిగా మారిపోయ్యాడు. ఆరంజీ కలర్ పిట్రుగా ఉన్న లాగూ చొక్కా, ముఖం కనిపించకుండా చంపలంతా జుట్టు, కళ్ళను కప్పేసేజుట్టు, జూలాలపై వాలే జుట్టు. మెడలో పెద్ద పూసల దండ.

మాలిని ముదురు రంగు పెద్ద పెద్ద పూల చీర, అలాటిదే చేతులు లేని జాకెట్టు, అదే రంగు గాజులు, పెద్ద లాకెట్ గొలుసు. వాటికి తోడు పెద్ద బన్ ముడి, అరచేయి అంత అద్దాల కళ్ళజోడు. మూరెడు పొడుగు హాండ్‌బ్యాగ్ ఏమిటో ఎబ్బెట్టుగా ఉంది. విమల మోచేత్తో 'చూడుచూడు' అన్నట్లు నా చేతిమీద పొడిచింది.

ముందుగా నేనే తెప్పరిల్లి. "ఏమయ్యా, మరిదీ, కులాసా, మా చెల్లెలి పుణ్యమా అంటూ మూడేళ్ళకైనా ఈ వూళ్ళో అడుగు పెట్టావు" అన్నాను లోపలికిదారి తీస్తూ.

"ఏం చెయ్యను వదినా మా ఆఫీసరు నాకు మొగుడనుకో. వచ్చినా సెలవు యివ్వడు అంటూ మాలినికి మమ్మల నందరినీ పరిచయం చేశాడు.

"అమ్మా! నీ కోడలు ఎలావుంది? నా సెలక్షను బావుందా? నీ వంట్లో కులాసాగా వుంటున్నదా?" ప్రశ్నల వర్షం కురిపించాడు.

"ఏమిటోరా ఆంజనేయులూ, పెద్దతనం. ఏదో ఇలావున్నాను. ఎప్పుడనగా భోజనం చేశావో? పద పద. నీ కిష్టమని గోంగూర పులుసు గుత్తివంకాయకూర అల్లం ప......"

"ట్రైన్‌లో మీల్స్ తీసుకొన్నాము" చల్లగా చెప్పాడు. అదివిని అందరం నీరసించి పోయాం. వాళ్ళకో గది చూపించి వంటింట్లోకి నడిచాము. అత్తగారు అందరికీ ఒక్కసారి వడ్డించారు.

"ఒసేయి కమలా! నాకు తెలీక అడుగుతాను. వాడు పేరుకు తగ్గట్టు వేషం వేసుకొచ్చాడు. ఇహ అది పరేసరి, దాని నోట్లోంచి ఒక్కపలుకు వూడిపడలేదు. వాడికి ఇష్టమని ఇన్ని రకాలు చేశాను? అన్నీ వృధా అయ్యాయి" అంటూ బాధపడ్డారు అత్తగారు.

"అత్తగారికి కోడలు పిల్లనచ్చనట్లువుందని మనసులో అనుకున్నాను.

"ఇప్పటి వేషాలు అలావున్నాయిలే అమ్మా. అవన్నీ పట్టించుకునే రోజులు కావు. తొందరపడి

---

డికి ఎంత అవసరమో అంత ముఖ్యంకూడా. లైంగికస్వేచ్ఛను అదుపులో పెట్టడానికి వ్యక్తిత్వాన్ని తేజోవంతం చేయడానికి, అలాటి వ్యక్తిత్వంతో కుటుంబాన్ని, సంఘాన్ని ప్రభావితం చేయడానికి లైంగిక విజ్ఞానం ఎంతైనా అవసరం.

దానికి సాటియైనది లేదు.

★

ఏదన్నా అనేవు. వాడు మనవాడయినా. అమ్మాయి పరాయిది నొచ్చుకొంటుంది" శ్రీవారు అన్నంలో గోంగూర పులుసు కలుపుకుంటూ అన్నారు.

"ఏమిటిరా విశ్వం, నీ వుద్దేశం నేను నానా మాట లనేదాన్ననేగా?" అత్తగారు గద్దించి అడిగారు.

శ్రీవారు అసలు ఎక్కువగా మాట్లాడరు. ఎప్పుడన్నా నోరు మెదిపారా, విపరీతార్థాలకు లోనౌతారు. అప్పుడు నేను కల్పించుకుని వాతావరణం చల్లపర్చటం మామూలే.

"అదిగాదండీ అత్తయ్యగారూ, మన పద్ధతులన్నీ ఒకటే కాబట్టి కలిసిపొయ్యాము. వాళ్ళు పెద్ద సిటీనుంచి దిగారు. వాళ్ళ పద్ధతులు మనకు కొస్త ఎబ్బెట్టుగా వుంటాయి. మనం మంచిచెప్పినా వాళ్ళు అపార్థం చేసుకోవచ్చు. మనమే చూచీ చూడకుండా పోవాలనేది మీ అబ్బాయి అభిప్రాయం" అంటూ సర్ది చెప్పాను.

శ్రీవారు 'రక్షించావ్'అన్నట్లు కళ్ళతో సూచించారు. "వదినా, నీవు మాచెడగడునుదానివిసుమా" అన్నట్లు శేఖర్ ఓ చూపు చూశాడు. విమల ముసిముసి నవ్వులు నవ్వుకున్నది.

"నా అభిప్రాయం యిదీ అని విశ్వం నీతో చెప్పాడుటే కమలా! టక్కరి పిల్లా" అంటూ చిరునవ్వు చిందించారు అత్తగారు.

భోజనాలు అయ్యాక అందరం వంటింట్లోనుంచి బయటపడ్డాము. అత్తగారు భోజనం ముగించుకొచ్చేలోపల "కొత్త కోడలి"తో కబుర్లు వేసుకుందామని, నేనూ విమలా వాళ్ళగది గుమ్మం దగ్గరకు వచ్చి ఎదుటి దృశ్యం చూస్తూ నుంచుండిపొయ్యాము.

తోడికోడలు మంచంమీద పడుకుని వుంది. మరిదిగారు మీదికివంగి 'మాలిని'కి అటుపక్క ఇటుపక్క చేతులేసి ఖబుర్లు చెబుతున్నాడు. సూర్యం, చంద్రం, రేవతి, శ్యామ వాళ్ళని వింతగా చూస్తూ...శ్రద్ధగా వాళ్ళమాటలు వింటున్నారు. పిల్లలెప్పుడూ మా ఇంట్లో అలాంటిది చూడలేదు. వాళ్ళకి వింతగా వుంది. మాకూ వింతగానే వుంది. పల్లెటూరు పద్ధతుల ప్రకారం పగలు ఎవరి మాడుల్లో వాళ్ళు వుంటాము. మాకు కొస్త సిగ్గువేసింది. అయినా వాళ్ళకు లేని సిగ్గు మాకు ఎందుకు? మేం వచ్చాము చూడండ్రా అని రాని పొడిదగ్గు దగ్గాము. మరిదిగారు మాకేసి చూచి "రండిరండి వదినలూ." అంటూ ఆహ్వానించాడు.

మొదలాయి ఖబుర్లు. ఎలా ప్రేమించి ఎందుకు పెళ్ళాడవలసి వచ్చిందీ తను ఎంత ఆదర్శవంతుడో వగైరా ఖబుర్లు చెబుతూ మరిదిగారు,మాలిని జుట్టు నిమురుతూ, భుజము తట్టుతూ, ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని రాస్తూ చిన్నసైజు కోతి చేష్టలు చేస్తూనే వున్నాడు. మాలిని పడుకున్న చోటునుంచి అంగుళం కదలక కళ్ళు తప్పుతూ చూపుల్లోనే అనురాగాలు కురిపిస్తున్నది.

"ఈ విశాల ప్రపంచంలో ప్రేమించుకుని పెళ్ళాడింది వీళ్ళు ఇద్దరేకాబోలు. ప్రేమంటే వీళ్ళదే అనుకోవాలని కాబోలు ఈ పాడుచేష్టలు" అనిపించింది మాకు.

"ఏమర్రా పిల్లకాయలూ. ఏం చేస్తున్నారు?" అంటూ అత్తగారు రంగంలోకి ప్రవేశించారు. ఆవిడావిభ్రాంతపోయిఓక్షణం నించుండిపొయ్యారు. తెప్పరిల్లి గదిలోకి అడుగుపెట్టారు. మరిదీ మాలినీ లేస్తేగా? అబ్బే! వాళ్ళెందుకు లేస్తారూ, మా అత్తగారు కూడచూచి తరించవద్దూ!

మళ్ళీ కథ మొదలు. మరిదిగారు కథ చెప్పటం పూర్తి కాగానే అత్తగారు వెంటనే అన్నారు. "నీ మాయదారి ప్రేమ గొడవ అలా వుంచు. ఇక్కడికి వచ్చి నీ అన్నయ్యతో చెప్పి అందరి ఎదుటా మూడుముళ్ళు వేస్తే ఎంత బావుండేది! దీని పెద్దవాళ్ళు ఏమయ్యారు?"

అత్తగారి మాటకు మాలినికి కోపం వచ్చింది. మరిదిగార్ని ఇంగ్లీషులో దులిపేసింది. ఇంగ్లీషు వాళ్ళ పద్ధతిలోనే బ్రతిమిలాడుతూ చల్లపరిచాడు ఆమెను మరిదిగారు.

అత్తగారికి అర్థం కాక "ఏమిటే వాళ్ళు మాట్లాడుకొనేది?" కళ్ళతో ప్రశ్నించారు.

"మరిదిగారు యింతసేపు మాట్లాడినా మీకు అర్థం కాలేదా అత్తయ్యగారూ, మాలినియిప్పుడు వుత్తమనిషి కాదుట.అందుకే మనకు చెప్పేటైము లేక పెళ్ళి చేసుకున్నారుట." విమల కొస్త ఎగతాళిగా అంది. అత్తగారు నిర్ఘాంత పోయి ముక్కుమీద వేలు వేసుకున్నారు. పెళ్ళి కాకుండా కడుపు ఎలా వచ్చిందో మా అత్తగారికి అర్థం కాలేదు.

అత్తగారూ, ఆవిడతోపాటు మేమూ బైటకి వచ్చాము.

ఇవతలికి రాంగానే అత్తగారు యిహ పట్టలేక "మాయలమారి మారెమ్మలాగుందేవ్ అది. ఇది వరకు ఆంజనేయుడు ఇలా ముంగిలా ఎప్పుడన్నా వున్నాడా? అమ్మా అది చెయ్యి ఇది చెయ్యి.అంటూ నన్ను వేధించుకుతినే వాడు. మన మాటలేదు మన చూపులేదు. మాలా, మాలా అంటూ గోల ఏమిటేమిటో ఇంగిలీసులో కూసుకోవటం. వీడిని కోతిని ఆడించినట్లు ఆడిస్తున్నది. ఒకరిమీదఒకరు ఆ పడటం ఏమిటీ రామ రామ." అన్నారు.

నేనూ విమలా ఒకరి ముఖాలు వకరం చూచుకున్నాము.

"పెళ్ళి కాకుండా కడుపెలా వచ్చిందె కమలా?"

"ప్రేమించి పెళ్ళిచేసుకొనే వాళ్ళకు వస్తుంది కాబోలు. నాకు మటుకూ ఏం తెలుసు" వచ్చే నవ్వుని ఆపుకుంటూ అన్నాను.

యిదే సందని విమల "అత్తయ్యగారూ. ఒక్క మాట. నేను కాపురాని కొచ్చి నాలుగేళ్ళకాలేదు. ఎప్పుడన్నా రెండుజడలు 'వారి' కి యిష్టం కదా అని వేసుకుందామంటే .. ఒకటే గొణుగుతారు, వారూ నేనూ పెద్దగా నవ్వుకుంటే, 'పెద్ద వాళ్ళం ఉన్నామని గ్రహించి మెలుగు. పెళ్ళికావలసిన పిల్లవుంది, దాని మనసు చలిస్తుంది' అని సాధిస్తారు. మీ చిన్నబ్బాయి అలా వెకిలిగా ప్రవర్తిస్తూ వుంటే ఏం అనరేం?" అంది కాస్త గట్టిగా.

"ఏమిటే విమలా. బుద్ధిలేనిమాటలు, ఇప్పుడు వాడి పద్ధతులు బాగున్నాయని నీతో అన్నానా? వాడిని దానిని నెత్తినెక్కించుకుని మిమ్మల్ని

# నాగరికతలో ప్రగతి

— వెంకట సుబ్రహ్మణ్యం

నీ ఇంటి వెనుకనున్న
మురికివాడల చరిత్రలోకి
ఒక్కసారి ధైర్యంచేసిచూడు
విలాపాల ఊర్పులు
లోతుకుపోయిన పాలబుగ్గల
పసిపాపల ఏడ్పులు
కాలేకడుపుల కఠోరసత్యాలు
వొళ్లుకప్పని వస్త్రాలు
భరించగలవా ఈ నిజం?
తిప్పుకుంటావు నీ దృష్టి మరుక్షణం
ఎందుకంటే
అదొక విలాప జగతి
అందులోనే దానికి ప్రగతి!
నీ ముందరి వీధిలోని
నైట్ క్లబ్ లోకిచూడు
పూర్తి వెలుగు భరించలేక
ఎర్రని మసకవెలుగుల
ఎటాచ్డ్ బార్ లో
టేబుల్ పై కాలాన్నిచ్చిన
'క్యాబరేల్' డాన్సర్ కాలితొడలలో
కనుపించని వాటికై
వెదికే కక్కుర్తికళ్ళల్లో
ఏం కన్పిస్తోంది?
తిప్పుకోగలవా నీ దృష్టి
తిప్పుకోవు
ఎందుకంటే
ఇది విలాసజగతి
'నాగరీకుల' ప్రగతి!!

రాచి రంపాన వేస్తున్నట్టు మాట్లాడుతున్నావ్! కమలను చూసు దాన్ని చూచి నేర్చుకో బాగుపడతావు", కొద్దిగా బాధపడుతూ అన్నారు.

"అవునులెండి అక్కయ్యదంతా గడుసుతనం కీలు ఎరిగి వాత పెడుతుంది. అదే కమ్మగా ఉంటుంది." విమల మాటలకు నవ్వు వచ్చింది. "అదిగాదే, విమలా! కోనీ తర్ఫీదు నాలాగా యివ్వనా?" అంటూ అనునయంగా భుజంమీద చెయ్యివేశాను.

మారు మాటాడక తలవంచుకుంది విమల.

ఆ రోజుకి కొత్తకోడలు గది విడిచి బయటికే రాలేదు. మర్నాడు ఉదయం మా పనివాడు పాలు పితుకుతుంటే గేదె దగ్గరకు వెళ్ళి మాలిని చూస్తూ నుంచుంది. గేదె ఒక్క ఎగురు ఎగిరి మాలిని మీదకు వచ్చింది. ఒక్క దూకున గదిలో కొచ్చి పరుపుమీద పడింది. గేదెను చూచి దున్నపోతు అనుకుందట. దున్నపోతు ఎలా పాలు యిస్తుందా అని చూడటానికి గేదె దగ్గరకు వెళ్ళిందట. ఏమిటేమిటో చెబుతున్నది. మా అత్తగారు 'ఏం చోద్యమే నా తల్లీ' అంటూ అక్కడనుంచి వెళ్ళి గేదెకు పీకెడు మిరపకాయలు దిష్టి తీశారు.

ఇద్దరి బావగార్లతో సగం ఇంగ్లీషు. సగం తెలుగు మిక్చర్ చేసి మాటలు మొదలు పెట్టింది మాలిని. శ్రీవారికి అసలే ఆడపిల్ల అంటే భయం. ఏం మాట్లాడాలో ఎలా వేగాలో తెలియక బైట పని వుందని లేచి వెళ్ళారు. శేఖర్ మటుకు సమవుజ్జీగా మాట్లాడాడు.

సాయంత్రం కాగానే "నాకేం యీవూళ్ళో తోచటంలేదు. బోర్‌గావుంది. షికారు వెళదాము. లేకపోతే ఏమయినా టెంపుల్స్ వుంటే చూచి వద్దాము" మాలిని అంది.

"మాడు చెల్లాయ్. ఇదేం బొంబాయికాదు. యీ వూళ్ళోవుంది రెండే రెండుగుళ్ళు పోలేరమ్మ గుడి. అంకాళమ్మగుడి. ఒకగుళ్ళో విగ్రహమేలేదు. తరువాత నీయిష్టం" అన్నాను.

"ఆ వున్నగుడే చూద్దాము." అంటూ అందరినీ బైలుదేరమంది. అత్తగారు లోలోపల గొణుక్కుంటూ వుండిపోయ్యారు. యిదే సందని శేఖర్ విమలా తయారయారు. ఏవోసాకులుచెప్పి నేను తప్పించుకున్నాను.

ఆంజనేయులు పెద్దగళ్ళలుంగీ పూల పూల షర్టు వేసుకున్నాడు. మాలినికూడా అలాటి లుంగీ షర్ట్ వేసుకుని జుట్టు భుజాలమీదకు జీరాడుతూ వదిలేసింది. చేతిలో బ్యాగ్ సరేసరి. మాలిని పమిట లేకుండా అలా గదిలోంచి రాంగానే అందరూ నిర్ఘాంతపోయాము.

అత్తగారి అనుమతితో నేనే మాలినికి నచ్చచెప్పి లుంగీమార్పించి చీర కట్టించి పంపించాను. వాళ్ళు అటు వెళ్ళంగానే అత్తగారు నాతో "ఒసేయ్ కమలా! వీడూ అదీ వాళ్ళ వూరు వెళ్ళిపోతే బాగుండునే" అంటూ మొర పెట్టుకున్నారు.

వెళ్ళిన అరగంటకల్లా మరుదులూ తోడికోడళ్ళూ మొహాలు మాడ్చుకుని తిరిగివచ్చారు. నేను నవ్వుతూ పలకరించినా జవాబు రాలేదు.

గదిలోనుంచి మరిదిగారు మాలినిని బ్రతిమిలాడటం, ఆవిడగారు అన్నింటికీ 'నో. నో. నో.' అనటం మటుకు నా చెవిన పడ్డాయి.

విమలని పక్కకు పిలిచి కారణం అడిగాను. నసుగుతూ అసలు విషయం బయట పెట్టింది.

వీళ్ళు షికారు వెళుతుంటే,... అమ్మలక్కలూ, కొందరు రైతులూ... "ఏమయ్యోయ్, శేఖరం బాబూ! దసరా పండుగలకు పగటి వేషగాళ్ళని తీసుకొచ్చావేమిటీ. లేక నాటకం వేయిత్తావా ఏంది. ఏకంగా వెంటేసుకు వచ్చావ్! అన్నారుట.

నిజమే మరి వాళ్ళ వేషం చూచి ఎవరికైనా అలాగే అనిపిస్తుంది. కాదని శేఖర్ చెప్పేలోగా... "మూతికి పూసుకుంది అక్కా!" అని ఒకరు. "తిరుపతి మొక్కా!" అని మరి ఒకరు "కుచ్చిళ్ళు దోపకుండా చీర ఎలా నుంచుందీ?" అని ఒకావిడ మాలిని చీరలాగి చూచిందట.

"ద్రౌపతీవస్త్రాపహరణంకాలేదు. అంతవరకూ నయమేనా. పరువుపోయేదే" అంటూ యిలాటివే మరికొన్ని చెప్పింది విమల. చిన్నమరిది, మాలిని, ఇంగ్లీషులో వాళ్ళను తిట్టారుట. అచ్చమైన తెలుగులో తిడితే మూతిపళ్ళు రాలిపోతాయని తెలుసు.

షికారు ఫలితంగా మా చిన్నమరిది పెళ్ళి చేసుకుని వూరినుంచి వచ్చాడని తెలిసి, ఆ వూళ్ళో వున్న బంధువులలో ఆడవాళ్ళు చూడటానికి వచ్చారు. మా అత్తగారు యింతవరకూ గుట్టుగానే వుంచారు. బంధు జనాన్ని చూచి నుదురు కొట్టుకొన్నారు. "కాసేపు వాళ్ళదగ్గర కూర్చుని వెళుదువుగాని" అని మాలినిని చాటుగా బ్రతిమిలాడి ఆడవాళ్ళ మధ్యకు లాక్కొచ్చాను.

"చేతిగాజులు చెవలకు తగిలించుకున్నావేమిటి కోడలు పిల్లా!" ఓ పిన్నిగారు మాలిని చెవులకున్న పెద్ద సైజు రింగులు చూస్తూ అంది.

"మెడలో మంగళ సూత్రాలు ఏవీ?" మరో కావిడ ఆశ్చర్యంగా అడిగింది.

అత్తగారితో సహా అందరంగతుక్కుమన్నాము.

"ముత్యాల నెక్‌లెస్‌కు మాచ్ కాదని తీసి పెట్టెలో పడేశాను." మాలిని అదేదో సాధారణ విషయంలా జవాబు యిచ్చింది. ఇంకా వాళ్ళేదో అడుగుతుండగా -

"ప్రసాద్‌కు వంటరిగా వుంటే తోచదు. వస్తా" అంటూ మాలిని తిప్పుకుంటూ లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది. వచ్చినవాళ్ళు వచ్చినట్లే వెళ్ళారు. ఆ రోజంతా మా అత్తగారు ఖిన్నురాలై వుండిపోయ్యారు.

మర్నాడు ఉదయం బొంబాయికి ప్రయాణం కట్టారు.

తల్లి ప్రాణంకదా. మా అత్తగారు "ఓ నెల వుంటానంటివి. అప్పుడే మళ్ళీ ఏం ప్రయాణంరా ఆంజనేయులూ" అన్నారు.

వెంటనే గదిలో నుంచి మాలిని గట్టిగా అంది. "ఇంట్లో వున్న వాళ్ళకూ బైటవున్న వాళ్ళకూ బొత్తిగా మేనర్స్ తెలీదు. ప్రసాద్ అని పిలువ గూడదూ, ఆంజనేయులూ హనుమంతుడూను. బావగార్లతో మాట్లాడితే అక్కయ్యలు ముఖం మాడ్చుకోటం చూడలేదా? మా బొంబే రండి! నాకు ఎంత 'సింపతీ' వుందో చూపిస్తాను. సింగ్ ముఖర్జీ. రామ్ పాల్- ఎందరో నన్ను పెళ్ళాడతానన్నా. ప్రసాద్‌నే పెళ్ళాడినందుకు బాగా బుద్ధి వచ్చింది. మీ అత్తగారి యిది అంతా నా మీద చూపించారు బాలిదూ? ఒక్కమాట - నేను ఆధునిక కాలం కోడలినని మరవకండి" అంటూ నాలుగూ దులిపేసింది.

చిన్న మరిది ఏమీ అనకపోగా. "పూరుకో మాలా, ఎందుకలా హైరానా పడతావు" అంటూ బ్రతిమిలాడాడు.

ప్రయాణమై వెళుతూ, అత్తగారితో చిన్నమరిది "అమ్మా! మాల హృదయం చాలామంచిది. లోపల ఏం దాచుకోదు. పెద్దదానివి ఏమీ అనుకోకు," అన్నాడు. కొత్తకోడలు వస్తుందీ అన్నంతసేపుపట్టలేదు రావటమూ తిరిగివెళ్ళటమూ అప్పుడప్పుడూ మా అత్తగారు "ఏమే కమలా! ఆ మారెమ్మ (కొత్త కోడలికి మా అత్తగారు తగిలించిన నిక్ నేమ్) అంజనేయులికి అన్నం వండి పెడుతుందా? లేక వీడే దానికి వండి పెడుతున్నాడో?! బంగారంలాంటి వాడు. దాంతో యెలా వేగుతున్నాడో" అంటూ బాధపడుతుంటారు. నేను వింటూ వూరుకుంటాను. అంతకన్నా ఏం చెయ్యగలను?

డిజైన్

